The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

102721

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

హైదారాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn) MONDAY 11-12-33

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౧౧ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ మార్గశిరబ॥౫ సోమవారము ౭-౩-౧౩౪౩ ఫ { సంచిక ౬౦

వాడియా సంస్థానము

ఇప్పుడు వాడియా సంస్థానమునకు ప్రభువగు నాందార్ దర్బార్ శ్రీసురగ్వాలా సాహెబ్ గారి వయస్సు ౨౯ యేండ్లు వారు ౧౯౦౪ వ సంవత్సరము మార్చినెల ౧౧వ తేదీనాడు జన్మించిరి. వారు వాడియాలో సమర్థుడగు నొక ట్యూటరునుండి విద్య నభ్యసించి ౧౯౨౦ లో ౧౬ ఏండ్ల వయసప్పుడు సింహాసనమెక్కిరి. పట్టాభిషేక కాలమున పశ్చిమ కథియవాడ సంస్థానములకు స్థాయిగారితిరపున రాజకీయప్రతినిధి (పొలిటికల్ ఎజంట్) అగు దొర సంస్థానముయొక్క ముఖ్యపట్టణమునకు వచ్చియుండెను నాందార్ దర్బార్ సాహెబ్ గారు గొప్పదియు ప్రాచీనమున్న అగు వంశములో జన్మించినవారు. కథియవాడకు పేరిచ్చినట్టి అప్రసిద్ధమైన 'కథి' అనుజాతియొక్క ఒకశాఖయగు విరాణిశాఖకు చెందినవారు. ఘనతజెందిన రాణీసాహెబ శ్రీ కువర్బసాహెబ్ గారుకూడ చక్కగా చదువుకొన్నవారు నాందార్ దర్బార్ సాహెబుగారికి ఇందూబా, కమలాబా అను నిద్దరు కూతుండ్లు గలరు. యువరాజగు కుమార శ్రీ కృష్ణకుమారసింహజీగారు ౧౯౨౧ ఏప్రిలు ౨౩ వ తేది జన్మించిరి

వాడియా సంస్థానము కథియవాడ—పశ్చిమ హిందూస్థాన సంస్థానముల ఏజన్సీలో నున్నది జునగాడ, గోండల్, జమ్నగర్, చితల్, బిల్ఖా సంస్థానముల సరిహద్దులు వాడియా సంస్థానములోని పల్లెల సరిహద్దుల నానుకొనియున్నవి పశ్చిమ కథియవాడ ఏజన్సీలో అది ౪ వ తరగతి సంస్థానము (ప్రాచీన విభజన ననుసరించి) ఈ సంస్థానమునకు ఫౌజ్దారి విషయములలో మూడేండ్ల కఠినశిక్షయు రూ ౫౦౦౦ జరిమానాయు—ఇంత వరకు మాత్రము విధించుటకు హక్కున్నది దివానీ విషయములలో మొత్తము రూ౧౦౦౦౦ లకు మించినది ఉండదు. ఈ సంస్థానముయొక్క విస్తీర్ణము ౯౦ చదరపుమైళ్లు ఇందులో ౧౯ పల్లెలు గలవు శీతోష్ణస్థితి ఆరోగ్యకరమైనది సంస్థానము తండ్రితర్వాత పెద్దకుమారునికి చెందుచుండును ఈ సంస్థానము బ్రిటిషు ప్రభుత్వమునకు రూ ౭౨౨౦.౧౫.౦ ల పేష్కసు (కప్పము)ను బ్రిటిషు ప్రభుత్వమునకు చెల్లించుచున్నది. గాయక్వారు ప్రభువుకు రూ ౩౯౩౭-౦-౦ లను జమాబందీగా చెల్లించుచున్నది రూ ౧౪౧-౫-౦ లను జునగాడ మరియు జొర్త్పి సంస్థానములకు చెల్లించుచున్నది. సంస్థానపు సంవత్సరాదాయము రూ ౨౪ లక్షలు సంస్థానమందు ప్రజాశాంతిని రక్షించుటకుగాను పోలీసు ఏర్పాట్లుగలవు సంస్థానము మధ్యలో ఒక్క జైలు గలదు.

దివానీ ఫౌజ్దారి న్యాయవిచారణము హుజూరు మరియు న్యాయాధీశుడు—వీరి కోర్టులో చేయబడును సంస్థానములలో మొదటిసారి విచారింపబడవలసిన న్యాయాధీశుని కోర్టులో విచారింపబడును. హుజూరుకోర్టులో న్యాయాధీశుని తీర్పులపైనను ఉత్తరువులపైనను వాటిని మార్చవలసినదని దరఖాస్తులున్న అప్పీళ్లున్న విచారింపబడును భూమాన్యగాయము వసూలుచేయుటకై సంస్థానములో నాలుగుభాగములు ఏర్పరుపబడినవి, వాటపేరు మహాళ్లు. ప్రతిమహాలులోను భీ[illegible]కామాన్య దాయ సంబంధమగు పనిని వహివాటదారుడు చేయుచుండును. దానిని హుజూరు ఆఫీసు స్వయముగా తనిఖీచేయుచుండును. భగ్బాటి పద్ధతికి బదులు విఘటిపద్ధతి ఏర్పరుపబడినది. పక్కా బందోబస్తు జరిగినతర్వాత భూములు వాటి రకమునుబట్టి తరగతులుగా విభజింపబడును. శిస్తులున్ను ఆతరగతుల ప్రకారము ఏర్పరుచబడును. సంస్థానము గ్రామముల బ్యాంకి అను పేరుతో నొక బ్యాంకని ఏర్పరచి వ్యవసాయకులకు తక్కువవడ్డీతో అప్పుల నిచ్చుటకు ఏర్పాట్లు గావించినది

పంటలులేని కాలములో అప్పటి పరిస్థితులనుబట్టి విమతిశిస్తును బరాయించియుంచియో, మాఫీచేసియో రైతులకు సాయము చేయబడును. తక్కావికూడ సులభముగా దొరకును.

భూమి చాలా సారవంతమైనది. జొన్నలు, సజ్జలు, ప్రత్తి, వేరుసెనగ, గోధుమలు, చెఱకు చక్కగా పండును. బ్రాంచి టప్పాఖానాకు సబ్ పోస్టాఫీసుగా మార్చి దానితోకూడ టెలిగ్రాఫు ఆఫీసు చేర్చినప్పటినుండి వాడియా, ధానాదేల్లి మరియు ఇతర చుట్టుపట్ల గ్రామముల ప్రజలకుచాలా అనుకూలమైనది. ఆ ఆఫీసులను పోషించుటలో ఆదాయమునకు మించియున్న ఖర్చుభాగమును సంస్థానమువారు మరి ౫ ఏండ్లు భరించుటకు అంగీకరించినారు.

సంస్థానమువారు వాడియాలో మునిసిపాలిటీ యొకదానిని ఏర్పరచి దానిద్వారా వేరేపన్నులు లేకయే పల్లెల ఆరోగ్యవిషయములను గమనించుచున్నారు. ప్రజలందరిఆరోగ్యమునకు సంబంధించిన విషయములను—పరిశుద్ధిరోడ్లు చిమ్ముట, వీధులలో దీపములుంచుట, ఇటువంటివేయింకను యితరములగు వివిధములు—వీటిని నిర్వహించుటకగు ఖర్చును ఆ మునిసిపాలిటీ భరించును పట్టణమునకు యెలెక్ట్రీ దీపములను పెట్టించినారు రాజవీధుల కన్నిటికిని గలవు.

వాడియాకు సమీపములో సుంచు నొక ప్రదేశము మంచిప్రదేశమునకు గొనిరాబడుచున్నది. భూమి చాలా తక్కువధరకు అమ్మబడుచున్నది. అక్కడ స్థిరముగా నివాసముచేయగోరు వర్తకులకు సౌకర్యములన్నియు ఏర్పాటు చేయబడుచున్నవి.

సంస్థానము వాడుకకు పరిపోగా ఎక్కువైన భోజనపదార్థములు సజ్జలు, ఉన్ని, ప్రత్తి, వేరుసెనగ మొదలైనట్టివి సాధారణముగా సంస్థానమునుండి ఎగుమతి చేయబడుచున్నవి సంస్థానము కావలసినట్టి ఇతర భోజనపదార్థములు బియ్యము, కాయధాన్యములు, ప్రత్తిగింజలు, గుడ్డలు మొదలైనటువంటివి భావనగరు, వీరావళు, పోర్బందరు సంస్థానమునుండి దిగుమతి చేయబడును.

వాడియాకు సుమారు రెండుమైళ్లదూరమున గొండళ్ రైల్వే మెటాదనుండు వడియాడవిల్ స్టేషనుతో సంబంధముగలదు. వాడియా పట్టణములో వాణిజ్య మభివృద్ధిచెందగలుటకుగాను ౧౯౨౯ నుండి ౩ ఏండ్లవరకును ఎగుమతి దిగుమతి పన్నులను వసూలుచేయరాదని ఉత్తరువు చేయబడినది

వాడియా సంస్థానములో ఒక వైద్యశాల గలదు అందు ఒక సబ్ అసిస్టెంటుసర్జను బయటనుండి వచ్చు రోగులకునుగూడ చికిత్స సలుపుచుండును. ఆసబ్- అసిస్టాంటుసర్జను కంటిపొరలు మొదలైనటువంటి రోగములకు చికిత్సచేయును, ఆపరేషనుకూడ చేయును. చుట్టుపక్కలనుండు ఇతర సంస్థాన గ్రామముల ప్రజలును ఇచట చికిత్స పొందుచుందురు-

వాడియాకు కొంచెము దూరములోనుండు లువేరియా, అకాలా, కేరల అను గ్రామముల ప్రజలకు "దేశీయవైద్య" నొకని ఏర్పరచి వైద్యసౌకర్య మొసంగబడినది.

సంస్థానములో మొత్తము ౧౪ పాఠశాలలు గలవు. అందులో వాడియాలో ఒక గుజరాతి పాఠశాల, ఒక ఇంగ్లీషు మాధ్యమిక పాఠశాల, ఒక బాలికా పాఠశాలయుగలవు తర్వాత మోర్వాద, రాంపూరు, ఉజ్జ, గుఫాల, అకాల మరియులు వేయా గ్రామాలలో ౭ పాఠశాలలుగలవు. ఇవియేకాక సంస్థానము ఝూంగార్, కేరల, పిపల్వా, ఉమ్రాలి, దోర్వాను—ఈచోట్ల ౫ గ్రామ్యశాలలును నిర్వహించుచున్నది. నిమ్నజాతులకు అంత్యజ పాఠశాలయను నొక స్కూలున్నది. అక్కడ చదువు ఉచితముగా చెప్పబడును. బాలురకు నవీనపద్ధతియగు మాంటెసోరిపద్ధతి ప్రకారము చదువుచెప్పుటకై వాడియాలో బాలమందిర మొకటి స్థాపింపబడియున్నది. నగరములో బహిరంగోద్యానము, సంస్థానవనము, హుజూరు నగరు రాచమహాలు, హవేలి, కూరగాయలమార్కెటుగలవు. ౧౯౩౧ సంవత్సరపు జనాభాలెక్కననుసరించి సంస్థానమందలి జనసంఖ్య ౧౩,౭౧౯ సంస్థానమందలి ముఖ్యాధికారులందరు హిందువులు.

—, స్టేట్మెంటు, టైమ్సు ఆఫ్ ఇండియానుండి"

పల్లెటూరి ప్రజలనివేదనము

శ్రీమతి పున్నావ లక్ష్మీబాయమ్మగారు

కారేపల్లి యువజనసంఘ భాషానిలయమును గూర్చి అభిప్రాయము

భారత యువజనసంఘము కారేపల్లియొక్క సహాకార్యదర్శియగు లోకనాథ శర్మగారిట్లు తెల్పుచున్నారు:—

కారేపల్లి, ది ౨౧-౧౨-౩౮కి తేదీన గుంటూరు వాస్తవ్యురాలును ప్రఖ్యాత విదుషీమణియును, భారతబాలికల సంస్థాపకురాలునగు శ్రీమతి పున్నావ లక్ష్మీబాయమ్మగారు [illegible] యీ గ్రామము దయచేసినప్పుడు మా భాషానిలయము దర్శించి, తమ భర్తగారగు శ్రీయుత పున్నావ లక్ష్మీనారాయణ పంతులు గారచే రచింపబడిన మూడు గ్రంథరాజములను బహూకరించుటకు వాగానమొసంగి యీక్రింది అభిప్రాయము నొసగిరి.

„నేను నేడు నాసహచరులతో యీచటి భారతయువజనసంఘము దర్శించుభాగ్యము లభించినందులకెంతయు సంతసించుచున్నాను, [illegible] ప్రస్తుతరూపమును తెచ్చిన యీచటి సుత్సాహవంతులగు యువకులెంతయు ప్రశంసనీయులు [illegible] పరమేశ్వరుడు వీరలను యింకను ప్రజాహితసంస్థలు స్థాపించుటకును, తోడుపడుటకు సుత్సాహము యిచ్చుగాక, నిలయము దినదినాభివృద్ధి గాంచునుగాతయని మిక్కిలి ప్రార్థించుచున్నాను.”

బావిలోబడి మరణించుట

(స్వకీయ విలేఖరి)

కొండపాక, ౮ ౧ బహమన్ ౧౩౪౭ ఫ:—

గడచిన ౮ ౨౫ డై ౫ ౧౩౪౭ ఫసలీ మంగళవారం నాడు [illegible] అను ౨ సంవత్సరముల ఆడపిల్లయు మరియు ౫ సంవత్సరముల పిల్లవానిని ఇంటిలోనుండి [illegible] ఇంటిలోపిల్లలు [illegible] బావిలో పడెను. [illegible] బావిలో [illegible] పిల్లవానిని [illegible] బావిలోపడెను. [illegible] ఇంటిలో [illegible] బావిలోపడినసంగతి తెల్పుకొని [illegible] పిల్లవాని [illegible] పిల్లవాడు [illegible] తెలియుచున్నది,

కొబ్బరకాయల బేరము

[illegible] ధాన్యముల ధరలు [illegible] కొబ్బరకాయలు [illegible] ధాన్యము [illegible] బీదజనులకొరకు రూపాయలు [illegible] ఇచ్చేవారెవ్వరు లే ని తెలియుచున్నది

ధాన్యముల (ధరలు) హెచ్చుకావలయునని దైవమును ప్రార్థించుచు కొబ్బరకాయలను విరివిగా దేవునికి పగులగొట్టుచున్నారు పాపము ఆబీద కొబ్బరకాయలకు కష్టకాలము వచ్చినది

బీదరునివాసుల అవస్థ

బీదరులో నాలుగు మాసములనుండి ప్లేగుచేరినందున గ్రామవాసులు గ్రామమును విడిచి వెలుపల గుడిసెలు వేసుకొనిచాలా కష్టపడుచున్నారు. ఇట్టికష్టము భగవంతుడు కనులార చూడుచు క్రిందచెప్పినట్టి సమయములకు వీలుకలిగించుట చాలా దుఃఖకరముగా యున్నది. అనగా [illegible], వృద్ధులు, యువకులు, స్త్రీలుచాలా బాధపడుట అటుండి దొంగలబాధకూడ హెచ్చినది. కొన్నిక్రింద వివరింపబడు చున్నవి:—

౧ గులాం జైలానీదీన్ సా॥ తామీరాతు గుమాస్తా గారియొక్క గుడిసెకు కొంపకొట్టి నగలు, విలువగల యితర వస్తువులు, నగదురూకలు దొంగిలించిరి.

౨. బంట్రోతు (సి ఐ, డి) గుడిసెలో నలుగురు తస్కరులు జొరబడి యువకుని భార్య మెడపైయుండిన నగలు మొత్తము దొంగిలించి పలాయనమైరి.

3. జనాబు అబ్దుల్ ఖాలిక్ సా॥ తహశ్శీలు గుమాస్తా గారిగుడిసెలో కొందరు తస్కరులు జొరబడుటగని గుమాస్తా గారు ఒకనిని బలవంతముగా పట్టుకొనెను. అతనిని విడిపింపుట కు యింకొకడువచ్చి గుమాస్తాగారిని దెబ్బలుకొట్టి తప్పిపోయెను. వీరు అకస్మాత్తుగావచ్చి దొంగలించుటకాదు. వీరతే గ్రామ గస్తీచేయువారట. ఇండ్లపైన రాళ్లు విసురుదురు. హీనమైన తిట్లుతిట్టుదురు. వీరలవద్ద టార్చిలైటు దీపములుకూడా కలవు. ఇట్టిచేష్టలుచూచి గ్రామవాసులు మొదలగువారలు భయపడుచున్నను దొరకుట దుర్లభము,

గ్రామ నివాసులు అన్యాయ తాలుక్దారుగారివద్దకు పోలీసు సూపరింటెండెంటు గారివద్దకు వెళ్లి మొఱ పెట్టుకొనినను లాభములేదు.

శంకరపల్లి

(ఒక విలేఖరి)

శంకరపల్లి ౯ బహమన్.—

ఈగ్రామము ఆత్రాపుజిల్లాలో చేరిన పెద్దదగు గ్రామము. యిక్కడ 30 సంవత్సరములనుండి ప్రాథమికపాఠశాల అయ్యగారి వెంకన్నగారి జనకుని ప్రోత్సాహముచే జరుగుచుండెను. [illegible] ౧౩౩౪ ఫసలీమొదలు అంజుమన్ [illegible] హైదరాబాదునుండి నెల ౧౬కి ౫ రూపాయిల చొప్పున సహాయము లభించుచున్నది. ఇతరచందాలు నెల ౧౬కి ౫ రూపాయిలు లభించును. ఇంతకిరాయివలన ౩రూపాయిలుకూడా వచ్చుచున్నవి మొత్తము [illegible] రూపాయిల ఆదాయం కల్గియున్నది. [illegible] సా॥ గారు ప్రధానోపాధ్యాయులుగ నెలకు ౧౫ రూపాయిలను పొందుచున్నారు. అయ్యగారి వెంకన్నగారు రెండవ ఉపాధ్యాయులుగ ౫ రూపాయిలను పొందుచు విద్యాభివృద్ధిని చేయుచున్నారు తతిమ్మా రూపాయి పావలక్రింద వ్యయపరచుచున్నది. ఈపాఠశాలలో మొత్తం [illegible] మంది బాలురు కలరు నాలుగు తరగతులుగా విభజింపబడియున్నారు మూడవతరగతిలో [౨] హిందువులును [౬] ముసల్మానులు, రెండవతరగతిలో [౩] ముసల్మానులు ౨ హిందువులు: మొదటితరగతిలో ౫ హిందువులు ౮ ముసల్మానులు అక్షరాభ్యాసములో ౩ ముసల్మానులు. [illegible] హిందువులు [illegible] చేయుచున్నారు ఈమొత్తము బాలురలో ౫ బాలికలుకూడా గలరు ఇక్కడ [illegible] లేదు. [illegible] అధికారులయొక్క [illegible] సం॥ రం నకు ౧౮౫ రూపాయిల చొప్పున [illegible] అధికారులకు సప్లయి చెయగలందుకు కంట్రాక్టుగా యిచ్చివేయబడుచున్నట్లు తెలియుచున్నది.

గాంధీపతాకము; తాలూక్దారు గారికి ద్వేషము

ఆసఫాబాదు

౨౫ ఆజారు ౧౩౪౭ ఫ తారీఖున శ్రీయుత శ్యామసుందరంఅను వర్తకుడు, దేవాలయమునుండి తిరిగి యింటికివచ్చుచుండగా దారిలో రోడ్డుపైన జనులు గుమిగూడియుండగా అచ్చోటికి వెళ్లిరి అచ్చట తాలూక్దారుగారు [illegible] చేయించుటకు వచ్చియుండిరి. తాలూక్దారుగారిదృష్టి శ్యామసుందరునిపైన పడగానే వారు పోలీసు జవానును పంపించి వారిని అటకాయించిరి. ఆసమయములో శ్యామసుందరుని కోటుపైన గాంధీపతకము ఉండెను. „నన్ను ఎందుకు అటకాయించితిరి” అని అతడు అడుగగా „గాంధీపతకము కోటుపైన పెట్టుకొనినందున నిన్ను ఆపినాము” అని జవాబునొసగెను. తరువాత అతనియింటిని సర్చిచేసిరి కాని ఆక్షేపణీయమగు వస్తువులేమియు దొరకలేదు.


ఈవిధముగా ఈయువకు ౧౨ గంటలసేపు అటంకాపెట్టినసంగతి అధికారులదృష్టికి రాదగిన విషయము. గాంధీపతకము పెట్టుకొనుట దోషముగా మన ప్రభుత్వమువారు శాసించియున్నారా?

న్యాయవాదులగు కర్ణులు ప్రెంచు దొరగారిశ్రద్ధ ఈవిషయముపైన మరలుగాక!

హింగోలీ, పర్భనీ

సెప్టెంబరుఅంతము మహారాష్ట్రాదేశలోని ఇతర ప్రాంతములందును, గీతాజయంతి ఉత్సవము జరుపబడెను.

విజ్ఞానవిజయమండలి



పూర్ణచంద్రోదయ "రసము"

(రాజవైద్య డాక్టర్ [illegible] (రెడ్డి)

[illegible] ఆయుర్వే [illegible] చాలగ చింక [illegible] అనుప [illegible] కొందఱు [illegible] ప్రయత్నము [illegible] తెలిసిన వారు [illegible] గ్రంథము [illegible] గ్రహించినవారు [illegible] యున్నారు. కాని [illegible] ప్రయత్నించుచు [illegible] ప్రయత్నము వ్యర్థముగా యుపయోగపడలేదు"

ఇట్లొకరు చెప్పినమాట సత్యమేనా యేమి? నేను మా పూర్వీకులనుండి వచ్చు విద్య కొంత వైద్యమున కొలదియో గొప్పయో ప్రవేశము [illegible] వైద్యము [illegible] జేయుటకును ప్రయత్నించుచు నేయున్నాను [illegible] సభలకు [illegible] యున్నారు. కాని [illegible] శాస్త్రవేత్తల [illegible] ఆట్టివారు శాస్త్రవాకను [illegible] పూర్ణచంద్రోదయ మనియో మకరధ్వజమనియో [illegible] మోసగించుచున్నారు [illegible] యున్నారు

ఇట్లు [illegible] సింధూరించియో సిద్ధి [illegible] ఉపయోగమున్నది [illegible] ఇట్టివారిచే ప్రజలు ఆయుర్వేదమందు [illegible] హిందూదేశీయ సనాతన వైద్యము [illegible] నది [illegible] కలదు?

[illegible] పూర్ణచంద్రోదయము [illegible] తప్పక [illegible] ప్రథమసోపానము

[illegible] శుద్ధియొనర్చి [illegible] సంయోగ [illegible] మాత్ర [illegible] జాలును

౪-౩-౮౩ ఫ(జ) చమక గాలిగూడ) } వైద్యకళ సం|| మండి

సహజకవి బీచుకుంద మఠం మడివ్యాళయ్య 11-12-33

వీరు [illegible] శతాబ్దాంతమునందు ప్రఖ్యాతిగాంచిన వీరశైవకవులు వీరు కర్నాట కొంధ్రభాషలలో [illegible] ములను పాటలను రచించినారు బసవేశ్వరునియందు గాఢమగు భక్తిప్రపత్తి గలవారు వీరి జన్మస్థానము బీచుకుంద యను [illegible] జిల్లాయందున్నది. వీరి [illegible] నిజామాబాదు బీదరు జిల్లాలలో [illegible] వీరశైవుల [illegible] పాటలరూపమున [illegible] యముద్రితము [illegible] యాదరింపబడుచున్నది ఇట్లు [illegible] మండినయెడల కొంతకాలమునకు [illegible] జనుల [illegible] మునుండి [illegible] కాలగర్భమున [illegible] పోవునట [illegible] వీరశైవులలో పండితులు గలరు ధనికులుగలరు ఎల్లరిని వినయపూర్వకముగా విన్నవించుట [illegible] యంశము [illegible] సహాయపడ ప్రార్థితుడ

[illegible] [illegible] ప్రకటించుచున్న యంశములు [illegible] కవిగారి జీవితము [illegible] [illegible] తెలిసికొనవలెయును. [illegible] ప్రార్థించు [illegible] వారు.

పైయుదహరింపబడిన యంశములను [illegible] [illegible] గ్రంథముగాను ప్రకటించుటకు [illegible] సద్గుణ [illegible] శ్రీమాన్ బసవ లింగప్పస్వామిగారు మహాధ్యక్షులైయున్నారు. వీరికి [illegible] శిష్యులుగలరు. స్వామిగారు [illegible] కవిశ్రేష్ఠుని చరిత్రాంశము [illegible] సంగ్రహించుట [illegible] ప్రోత్సాహాసక్తి [illegible] (శివ [illegible] నిజామాబాదు) కవులలో [illegible] చి కవిగారి ప్రఖ్యాతి [illegible] చిరస్థాయి [illegible] తెలిసిన చరిత్రాంశములను (గుణములని విన్నవాని) కవిగారి జీవితము సంగ్రహముగా ప్రకటించు [illegible] చున్నవారు. చిత్రించి [illegible] తెలిసిన యంశముల గోలకొండ పత్రికాముఖమున ప్రకటించగలరు


ఇట్లు
(ఒక వీరశైవ [illegible])

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయము

ఎన్నికల జరుగు [illegible]

నిబంధనల [illegible] శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము [illegible] సభకు కార్యనిర్వాహక సభాధ్యక్షులుగాని, ఉపాధ్యక్షులుగాని అధ్యక్షులు [illegible] కాని [illegible] సభకు [illegible] అధ్యక్షులని ప్రకటింపబడినది. అధ్యక్షులగు నాయని రంగారావుగారిని, ఉపాధ్యక్షులగు పింగిళి కోదండరామారెడ్డిగారు గాని, [illegible] సభకు [illegible] చెప్పినారా? చెప్పిన [illegible] అధ్యక్షులనుగా [illegible] అది నిబంధనలకు విరుద్ధముకాదా! ఎన్నికలనాడు మొదలీయంశమును నిర్ణయించుటకై సభ్యులెవ్వరును కోరవచ్చునా లేదా? కార్యదర్శులు తెలుపగలరు

ఇట్లు
ఒక సభ్యుడు



పండిత భారతభూషణజీగారి ప్రచారము

ఆర్యసమాజ కార్యదర్శిగారు యిట్లు తెల్పుచున్నారు:—

శ్రీపండిత భారతభూషణజీ విద్యాలంకార, ఉపదేశకు గారు వచ్చియున్నారు. వీరు హైద్రాబాదు ఆర్యసమాజమునందు ప్రచారము చేయుచుండి హైద్రాబాదులోను, జిల్లాగ్రామాదులలోను ప్రచారము చేయగలరు.

మహమ్మదీయ యువతిని చెరుపగోరిన నేరము

పోలీసుజవానులకు నౌకరిపోవుట

షహాజాదీబేగం ౧౫ సంవత్సరంల వయస్సుగల మెదకు జిల్లానివాసిని నగరమునకువచ్చి హారీబావులిపోలీసుస్టేషన్లోనున్న సయ్యదు బమరొద్దీన్ దఫేదారు తన బంధువుఅయినందున ఆమె అతనిని కలియుటకై గుర్రపుబండిపై స్టేషనుకువచ్చి బంధువునకు వున్నాడా? లేడా? అనువిచారించెను. ఆస్టేషన్లో నుండిన సయ్యదు జాఫర్ అను జవాను మీబంధువుని పిలిపించెదను. మీరుయీగృహమందు వుండుడని దురుద్దేశముతో చెప్పెను అగృహము ఇదివరకు శిక్షననుభవించిన కిష్టయ్య అనుపేరుగల ఒకయువకునిది, ఆమెవెనువెంటనే సయ్యదుజాఫర్ అనువతడు దురుద్దేశము వెలిబుచ్చి బలవంతపెట్టపోగెను. స్త్రీరోదనము చేయుచుయింటిలోనుండి బయటికి వెడలెను. హిదాయతుఆలీఅను రెండవ పోలీసు బంట్రోతుకూడా ప్రోత్సాహపరచెను. వీరలు పట్టుబడిరి వీరిపై నేరము ఆపాదింపబడినది. చివరకు యిరువురిని పనిలోనుండి తొలగించిన ఆనంతరంకేసు విచారణ జరుగగలదని కోర్టువారు చెప్పినప్రకారం అమలుజరిపిరి. స్త్రీస్టేషన్ వద్దకువచ్చి తనబంధువునికొరకు తెలియజేయగోరుచుండు సమయమున బమరొద్దీన్ దఫేదారు స్టేషన్లో ఉండినకూడా ప్రత్యుత్తరమి య్యనందున యితనికి సంవత్సరంవరకు తక్కువపదవిలో పనిచేయుటకై తీర్మానించినారు.

మోటారుచే సైకిలుకుటక్కరు

షేఖుఅహమదు అనుమోటారు డ్రైవరు అఫ్జలుగంజి రోడ్డుపై తప్పుసైడుగా మోటారును నడిపించుటచే శారోజి అనువారి సైకిలునకుటక్కరుయిచ్చి మోటారు డ్రైవరుపలాయనమైనందున పోలీసువారు డ్రైవరునుఅరెస్టుచేసిరి. ఇతనిని న్యాయస్థానమున హజరుపరచిరి. సైకిలునకు టక్కరుఅయినందున సారోజిగారికి ౫ రూపాయలు నష్టముకలిగెను. సాక్షుల వలన డ్రైవరు నేరస్థుడుగా తేటపడినందున మౌల్వీమీర్ ముస్తఫా అలీసాహెబ్ [సిటీ మేజిస్ట్రేట్] గారు డ్రైవరునకు ౫ రూపాయలు జుర్మానా, జుర్మానా చెల్లించనిచో వారముదినములు జైలుశిక్ష అనుభవించవలసినదిగా తీర్మానించిరి

బాలికల ఉన్నత పాఠశాలకు విరాళము

శ్రీయుత తేలుకుంట వేంకటేశ్వరరావుగారు, [హైకోర్టు వకీలు] తమ జ్యేష్ఠపుత్ర స్వీకారము సందర్భమున రూ ౫ ల విరాళము సుల్తాను బాజారులోని, బాలికల ఉన్నత పాఠశాల కొరకు అనుగ్రహించిరి. శుభకార్యము సందర్భమున ఈవిద్యాసంస్థను జ్ఞప్తి యందుంచుకొని సహాయము చేయుట ప్రశంసార్హము

రూ ౧౧౧౦౦ కల్దార్లు కాజేయుట

సికింద్రాబాదు బన్సీలాల్ కంపెనీలో నౌకరుగానున్న రహీం పాషా పఠాను కంపెనీకి సంబంధించిన ౧౧౧౦౦ కల్దారు రూపాయిలను తీసికొని కనపడకపోగా కంపెనీ అధికారులుపోలీసులకు తెలియజేసిరి పోలీసువారు విచారించుచున్నారు అతనిపైన మోసముకేసు కట్టుటకై యిన్వెస్టిగేషను జరుగుచున్నదట.

మహారాజా బహదర్ గారి నగరులో దొంగతనము

నవాబ్ సర్దార్ యార్ జంగ్ బహదర్ (అడిషనల్ సిటీ మేజిస్ట్రేటు హైద్రాబాదు) గారు హైద్రాబాదు రెండవ కొల్బలపు పలేమువారి సంబంధించిన షేక్ మహబూబ్ మరి యుసమామాహాఖాన్ అనువిద్దరు సిపాయిలకు ౨ నెలల శిక్షవిధించిరి. కొన్ని రోజుల క్రిందట వారిద్దరు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దర్ గారి నగరువద్ద కాపలాయుండగావారు ఆనగరునుండి రెండుకత్తులను దొంగిలించిరట. దొంగిలించి వాటిని అమ్ముటకు యత్నించుచుండగా పట్టుబడి అరెస్టుచేయబడిరి.

ఉస్మానియా పట్టభద్రసంఘము

పురపాలక సేవకుపూనుట ఉస్మానియా పట్టభద్ర సంఘమువారియొక్క ఉపసంఘము నేర్పరచినది నవాబ్ మీర్ అహమ్మద్ అలీఖాన్, యం. ఏ., యల్. యల్. బి, మహమ్మద్ ఖలీముద్దీన్ అన్సారి, బి, ఏ., యల్ యల్. బి గుండేరావు బి ఏ, యల్ యల్. బి, శంకర్జీ, బి ఏ సాహెబ్జాదా మీర్ వలీఅలి, బి. ఏ—వీరు సభ్యులు.

హరిజన విద్యార్థి వసతి గృహము

హరిజన సేవక సమితి పక్షమున, లింగంపెల్లియందలి, మకర్రమద్దౌలా తోటయందు, హరిజన విద్యార్థులకొరకై వసతిగృహ మొకటి ఏర్పాటు చేయునందులకై నిశ్చయింపబడినది దీనికై డాక్టరు టి, ఓ రావుగారు, వారు తమ యాధీనమునందున్న యొక భవనములో కొంతభాగము. ఉచితముగా బాడిగ లేకుండునట్లు యొసంగియున్నారు విద్యార్థులకు భోజనము, బట్టలు ఉచితముగా నొసంగబడును ప్రస్తుతము పదిమంది బాలురుమాత్రమే తీసుకోబడుదురు అభ్యర్థులు తమ దరఖాస్తులను క్రింది అడ్రెసునకు బంపుకోవలయును.

రావి నారాయణరెడ్డి
ప్రధాన కార్యదర్శి
హరిజన సేవక సమితి.

మకర్రముద్దౌల తోట—
లింగంపెల్లి రోడు
హైద్రాబాదు దక్కన్.

అత్తగారి క్రౌర్యము

అత్తగారికి భర్త సహకరించినశిక్ష

సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటుఅగు పి జె. అండర్సనుగారు లక్ష్మక్కఅను నామెకును ఆమెకుమారుడగు ఈశ్వరయ్యకును చెరి ౩ నెలల కఠినశిక్షను విధించినారు ఒకనాడుఈశ్వరయ్యభార్య, ౧౪ ఏండ్లు వయస్సుగల సరస్వతి పేడ ముద్దక్రింద అలుకుచుట్ట పెట్టునట అంతట ఆఅత్తగారికి కోపమువచ్చి కొడుకుతోగలిసి కోడలికి ఎఱ్ఱగాకాల్చిన గొడుగుకమ్ములతో వాతలువేసి ఒకగదిలో కొన్నాళ్ళవరకు ఉంచెనట, ఈలోగా బారింటిప్రక్కనే ఉండుచున్న హైద్రాబాదులోనుండు అపిల్లతల్లి మహంకాళి ఉత్సవములో కనబడగా ఆమెతో పిల్లఅవస్థను చెప్పెను ఆతల్లి పోలీసువారితో చెప్పగాపోలీసువారు పిల్లను విడిపించి భర్తను అత్తగారిని అరెస్టుచేసి మొకద్దమాచేసిరి

రైలునుండి క్రిందపడిచచ్చుట

సికింద్రాబాదులో రామ్నకిష్ట రైల్వేస్టేషనువద్ద స్థానిక రైలుబండినుండి క్రిందపడి అధికముగా గాయములు పొంది నమహమ్మద్ ఘౌసింసాహెబ్ అను ౪౦ యేండ్లుగలవాడు నవంబరు ౧౪ వతేది కి ౧ యం అస్పత్రిలో చేర్చుకొనబడెను, అతడు డిసెంబరు ౪వతేది మరణించెను పోలీసువారు విచారించి చావునకు ప్రమాదమే కారణమనిరి

౪౦ యేండ్లవాడు ౯ ఏండ్లపిల్లతో!

పురుషోత్తం చిన్నస్వామియను పేరుగల ౪౦ ఏండ్ల వాడొకడు ... షీరాబాదులో రాజాబహదూర్ అను అయనయొక్క ౯ ఏండ్ల కూతురుతో సంభోగించెనట ఆ పురుషోత్తం సికింద్రాబాదులో యలెక్ట్రిక్ ఫిటరట. నగరపోలీసులతనిని ఫలక్నుమా వద్ద అరెస్టుచేసిరి. పోలీసుపరిశోధన జరుపబడుచున్నది. ఈ లోగాపిల్లకే. ఇ. ఆస్పత్రికి వైద్యపరీక్షకై పంపబడినది.

(బులెటిన్)

నైజాం రైల్వే పనివాండ్రసభ

డిసంబరు ౪ సోమవారము సాయంత్రము రైల్వే పనివాండ్రయూనియను బహిరంగసభ నొకదానిని జరిపెను. డి మాంటీగారు అధ్యక్షత వహించిరి. యూనియనుయొక్క సాధారణ కార్యదర్శియగు సోమయాజులుగారు రైల్వేపనివాండ్ర పరిస్థితులనుగూర్చి వివరముగా ఉపన్యసించిరి అంతట క్రింది నౌకర్లజీతముల విషయమున మార్పులుచేయుటకై ఏర్పరుచబడిన స్కీము మంచిదిగాదనియు రైల్వే బోర్డువారు దానిని వదలవలసిన దనియు నైజాంగారును ఇండియా ప్రభుత్వమున్ను రైల్వే పనివాండ్ర తరఫున శ్రద్ధవహింప వలసినదనియు తీర్మానింప బడెను

బులెటిన్

విడాకుల వ్యవహారము

హైదరలీ అనువతడు రోషన్ బేగం అను తనభార్యను వదలిపెట్టెను మత సంబంధమైన కోర్టులో తనివిడాకులకు అనుమతి పొందెను తర్వాత ఉర్దూపత్రికలలో విడాకులుజరిగినట్లు ప్రకటించి హైద్రాబాదు నగరమును వార్డన మేజిస్ట్రేటుగారిని మతసంబంధమైన కోర్టువారితీర్పును ఖాయముచేయవలసినదిగ గోరెను భార్యతరఫున భర్త ప్రకటించినంత మాత్రాననే విడాకులు చెల్లవు ఇమామియా ధర్మశాస్త్రములలో అట్లులేదు అనివాదింప బడెను వార్డన మేజిస్ట్రేటు రాజ్ బ్రిజ్ మోహన్లాలుగారు భార్యయొక్క ఆక్షేపణముత్రోసివేయుచు భార్యకు ఆక్షేపణయున్నచో కోర్టుద్వారా వ్యవహారము చేయవచ్చు ననిరి.

ఉద్యోగ విషయములు

గ్రామముల పరిశ్రీ తహశ్శీలు దారుగారు తాలూకా కో డంగలు స్థానము గద్దె ౧౯ బహమన్‌ ౯ జు చేరుటగుచున్నం గున వీరికి వేగులు శ్రీయుత జాకిబట్‌ ప్రొఫెసర్‌గారిని పేశేవర పనయునది మరియు యీ దిగువవారలను మార్చబడినారు

[౧] మౌల్వీ సయ్యదు అమీర్‌ ఉద్దీన్‌ హసన్‌ సా॥ తహశ్శీలుదారు తాలూకా షోరాపూరుగారిని తాలూకా కో డంగల్లునకు

[౨] మౌల్వీ మిర్జా మొయ్యుద్దీన్‌ బేగు సా॥ తహశ్శీలు దారు తాలూకా గంగావతినుండి తాలూకా షాపూరునకు

మౌల్వీ సయ్యదు అమీర్‌ ఉద్దీన్‌ హసన్‌ తహశ్శీలుదా రుగారు కొడంగల్‌ యొక్క పదవిని ౧౯ బహమన్‌ సన్‌ ౧౩౪౩ ఫ పొందగలరు ఏలన ౧౯ బహమన్‌ సెలవు ఉండి నందున మిర్జా మొయ్యుద్దీన్‌ బేగు సా॥ గారు ౧౦ బహమన్‌ కు షాపూరుయొక్క పదవిని పొందగలరు గంగావతి తహ శ్శీలు గురించి యేర్పాటు యింకా జరుగలేదు జరుగునంతవ రకు పేష్కారుగారి స్వాధీనములో వుండగలదు

మౌల్వీ ముబారజుద్దీన్‌ ఖాన్‌ సా॥ సువ్వం తాలూకు దారుగారికి ౬ మాహరు సన్‌ ౧౩౪౨ ఫ నుండి బహమన్‌ సన్‌ ౧౩౪౩ ఫ చివరకు సెలవు మంజూరీ ఆయినది.

మౌల్వీ మిర్జా మహమ్మదు అలీ సా॥ మదదుగారు (నిజా మతుజంగ్‌ బహద్దరు) షేకు హల్కా గారు యాత్రకు వెళ్లదలచినం దున వీరికి జీతం ముందుగానే యిచ్చుటకు మంజూరీ ఆయినది

మౌల్వీ మహమ్మదు ఫారూఖు సా॥ (మహమ్మదు మంకపు శాఖ, బీదరు) గారు ౨౪ ప్రారంభమునుండి ఇస్ఫందార్‌ చివరకు మూడుమాసములు సెలవు తీసుకొనినందున వీరికిబదులు నవా బు ఆహమదుసా॥ అమీర్‌ షేతాబద్దీగారిని నియమించినారు

మౌల్వీ మౌలానా బఖ్షు సా॥ (మదదుగారు జంగాతు) గారు ౯ బహమన్‌ మొదలు ౧౯ ఆర్దిబెహిష్టు సన్‌ ౧౩౪౩ ఫ చివరకు సెలవుతీసుకొని యాత్రకు వెళ్లుచున్నందున వీరికి ముం దుగానే జీతము యిచ్చుటకు మంజూరీఆయినది

ఔరంగాబాదు టూర్నమెంటు

బహమన్‌ ౯ నుండి ఔరంగాబాదు పాఠశాలయొ క్క టోర్నమెంటు పర్భణీలో కొలగు చూచువారలకు స్థలములను యేర్పాటుచేసినారు వాటి ఫుట్‌బాల్‌, టెన్నిసు మొదలగు ఆటలు జరుగగలవు

రాకపోకలు

మౌల్వీ మహమ్మదు సుహంసేన్‌ సా॥ జాఅపరి నా యిబు నాజము [విద్యాభ్యాసశాఖ] గారు అదిలాబాదునకు వెళ్లి యుండిరి నగరునకు దయచేసినారు

శవముతో మోటరువదలి డ్రైవరు పారిపోవుట

డిసెంబరు ౫ వ తేదిసాయ హైదరాబాదు పోలీసులు అఫ్జల్‌గంగ్‌ సమీపములో క్రొత్తగా కట్టబడుచున్న రోడ్డు లో ఒక మోటారులారీని అందులో నొక శవమును జూచిరి బాలరెడ్డియను నొకరు కొందరు స్నేహితులతోగూడి మెహి బూబునగరు పల్లెలో ఒకవిందుకై పోవుచుండగా త్రోవలో మోటరులారీ పెద్దరాయికి కొట్టుకొనెను అప్పుడు బాలరెడ్డి అదిగరుచే క్రిందపడి యబద్దగా దెబ్బతగిలెను డ్రైవరుఆతనిని లారీలోపెట్టుకొని ప్రయాణము చేయుచుండెను కానిమార్గము మధ్యములో బాలరెడ్డి మరణించెను. డ్రైవరుకు భయముపుట్టి శ వములోగూడ మోటరును వదలిపారిపోయెను పోలీసువారు తిన్నగా ఆతనిజాడతీసి అరెస్టుచేసిరి అతనిపేరు జావాద్‌ హు సేను పోలీసు పరిశోధన ముగియలేదు

హత్యలు

సికింద్రాబాదు కోర్టులో దరఖాస్తులు వ్రాయు గంగా ధరం అనునొకడు ౯ వ తేది ఆసుపత్రిలో డిసెంబరు ౫ మధ్యాహ్నము మరణించెను. పోలీసువారు పంచనామా జరి పి శవమును వైద్యపరీక్షకు పంపిరి వారు హత్యచేయబడెను పేదపరీక్ష గాయములవలననే మరణము సంభవించినదనిరి ఈ సందర్భమున లక్ష్మయ్య సోమసుందరం అను నిరువురు పో లీసులచే పట్టుకొనబడిరి వీరు గంగాధరం సోదరులట అక్టో బరు ౧౩ రాత్రి గంగాధరం కలాసిగూడలోనుండు పోవుచుం డగా యింటికిపోయి వారిని కొట్టిరట అంతట వారు గంగాధర మును విరుగకొట్టి తలపైకొట్టిరట వివరము లింకను విచా రింపబడుచున్నవి.

మ॥ ఘ॥ వ॥ నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

—(౦)—

క్రిస్మస్‌ మరియు సంవత్సరాది సెలవులు—౧౯౩౩—౩౪

చౌకచార్జి రిటర్ను టిక్కెట్లు

౧౯౩౩ డిసెంబరు ౧౪ వ తేది గురువారము మొదలుకొని ౧౯౩౩ డిసెంబరు ౩౧ వ తేది ఆది వారమువరకు రెండురోజులనుజేర్చి, ఈ రైలుమార్గముపై స్థానికముగాను త్రూగాను క్రింద తెలుపబడి న ఛార్జీలకు మొదటి, రెండవ, మూడవ తరగతుల టిక్కెట్లు రానుపోను ఉపయోగించునవి యివ్వ బడును.

ఈ తగ్గింపు బొంబాయికిపోవు ఈ రైలుమార్గము మీదనుండు స్టేషన్లనుండి త్రూబుకింగు విష యమున ౧౯౩౩ డిసెంబరు ౧౫ వ తేదినుండి మాత్రమే అన్వయించును.

మొదటి, రెండవ తరగతులు— ఒక ప్రయాణమునకు (పోవుటకు) అగుచార్జియు దానికిపైన అందు లో మూడవ వంతున్ను కలిపి అగు మొత్తము.

అన్ని బండ్లలో ౩వతరగతి— ఒక ప్రయాణమునకు (పోవుటకు) అగు చార్జియు దానికిపైన అందు లో మూడుపావులు కలిపి అగుమొత్తము.

ఈతగ్గింపులకు అధమపక్షము క్రిందసూచించిన ఛార్జీమొత్తములు ఉండవలెను. అనగా అంత కు తగ్గుచో పైచెప్పిన రేటుప్రకారము తగ్గింపు ఉండజాలదు.

మొదటి	తరగతి	...	రూ ౧౬—౧౩—౦
రెండవ	,,	...	౬—౭—౦
మూడవ	,,		౩—౩—౦

ఈటిక్కెట్లు కొన్నవారు ౧౯౩౪ జనవరి ౧౫ వ తేది అర్థరాత్రిలోగా తిరిగివచ్చు ప్రయాణ ము ముగింపవలెను.

ఇతర వివరములకును తక్కిన రైలుమార్గముల పైయివ్వబడు తగ్గింపులకును స్టేషనుమాస్టర్లకు గాని క్రింది దస్కతువారికిగాని వ్రాయుడు.

తేది ౧౪ నవంబరు ౧౯౩౩

(ఆజ్ఞచేత)
ఎచ్‌. ఇ. విలియంన్‌.
చీఫ్‌ట్రాన్స్పోర్టేషను సూపరింటెండెంటు మరియు కమర్షియల్‌ మేనేజరు.

అపూర్వవిజయము. స్త్రీలకుమాత్రమే.

కుట్టుపనితరగతి

త్వరలో పేరును రిజిష్టరుచేయించుకొనుడు. ఉపాధ్యాయినులుకూడస్త్రీలే.

మధ్యపట్టణములో పోయిన విజయదశమినాటి జవ హిందూ స్త్రీలకొరకు కుట్టుపని తరగతి ప్రారంభింపబడినది నాగరిక పద్ధతులలో స్త్రీపురుషుల అన్నిరకముల దుస్తులకత్తిరించి కుట్టుట నేర్పబడును రుసుము చాలా తక్కువ వివరములను స్వయముగాగానిలేక ఉత్తరప్రత్యుత్తరములద్వారా గానిక్రిందివారివలన తెలుసుకొనుడు

సూచన— స్త్రీ పురుషుల దుస్తులుచౌకగా కుట్టించి సకాలమునకు అందచేయ గలము ఒకసారి కుట్టించి చూడుడు

౭౦౩, హుస్సేనుగంజ్‌ — అఫ్జల్‌పూర్‌కర్‌, బంగళా
సుల్తానుబజారు — హైదరాబాదు దక్కన్‌

సౌభాగ్యవతి శాంతాబాయి రానడే.

మోటారుఅమ్మకము

1932 మాడెల్‌, 6 సిలండర్ల క్రిస్లరు అయి దుగురు కూర్చుండగల సలూను యజమానునిచే స్వయముగ నడుపబడి, సెలవులో పోవుటచే అ మ్మబడుచున్నది. 8000 మైళ్లకు తక్కువ నడచి నది. క్రొత్తదానివలె నున్నది. పరీక్షించుకొనవ చ్చును

వెల కల్దారు రూ 4000/-

రైల్వే డిస్పెన్సరి, లాలాగూడ, సికిందాబాదు — డాక్టరు స్పైలరు, లాలాగూడ

మజ్జిగ అమ్మే స్త్రీ, మజ్జిగ పోయుటకై వాడుకయిం టికి వచ్చి తలుపుతట్టెను, ఇంటి యజమాని తలుపుతీసి కోప ము చూపుతో, "ఏమి, ఇటా, ఇంత పొద్దుపోయి వచ్చావు" అని అడిగెను

మజ్జిగఅమ్మే స్త్రీ— "యేందయ్యా అట్లాంటావు నేనేం పెండ్లాన్నా కొను"

ఇంటి యజమాని — "అయితేమటి నా పెండ్లాం ఎట్లా పోయింది"

— —

వింతలు విశేషములు

మేజిస్ట్రేటు తననుతానే అరెస్టుచేసికొనుట

యుగోస్లావియాలో అంద్రి కెవాట్ జ్ అను పట్టణ ప్రధానమేజిస్ట్రేటున్న మేయరున్ను అగుటకుగా దగ్గిరనుండు ఒక పట్టణమునకు పోదలచెను. తనవద్ద రైల్వేచార్జి లేనందువల్ల టిక్కెటు కొనకయే ప్రయాణము చేయవలసివచ్చెను. అయితే చట్టమును గౌరవించు ధర్మాత్ముడు కాబోలు తననుతానే అరెస్టు చేసికొనెను. అంతేగాక తనకుమాస్తాకు „నిన్నిప్పుడు మమ్ములను పోలీసుకొట్టాలో పట్టణమునకు పంపవలెను'' అని ఉత్తరువిచ్చెను. అజ్ఞప్రకారము మేజిస్ట్రేటు గ్రామపోలీసు భటునితో కూడ చెప్పినచోటికి పోయెను. అచ్చట మేజిస్ట్రేటును నిజముగా అరెస్టుచేసి రైల్వేవారిని మోసగించినందుకు మూడునెలల జైలుశిక్ష విధించిరి

౧౧౪ గంటలలో ౭౫౨ మైళ్లుపరుగెత్తుట

౧౧ సం ౨౦ ని ౭౫౫ సెకండ్లలో ౭౮ సంవత్సరముల వయస్సుగల కర్వాస్ సింగ్ అను సిక్కుజాతీయుడు ౭౫ మైళ్లుపరుగెత్తినట్లు పాటియాలానుండి తెలియుచున్నది. అతడు ౩ నెలల నుండి పరుగెత్తుటను అభ్యసించు చుండెనట. ఇట్లుఅభ్యసించిన తర్వాత మొదటిపరుగులో ఒకటిరెండు ప్పారితోపాటి పడి ౨౧ గంటలలో ౧౨౨ మైళ్లుపరుగెత్తి ఒంటెను ఓడించెనట

జర్మనీలో దంగతనమునకుశిక్ష

జర్మనీలో దంగతనమునకు శిక్షింపబడుచున్న నేరస్థులను చాలకాలము ఉపేక్షాభావముతో చూచుచు చుండెను. అయితే ఇప్పుడు కలోనుకోర్టువారు ఇద్దరుశ్రీలు ఒక లారీలోనుండి దంగతనముగా ౬ నెలల జైలుశిక్షతో పత్క్కరించినట్లు తెలియుచున్నది.

చెట్టుమీదయిల్లు

ఏకియలో కొలారాడో యను నొకడు భూమినుండి ౩౦ అడుగుల ఎత్తున నొక పెద్దచెట్టుపై ఒక ఓగడిగల ఇంటిలో నొకదానిని కట్టించినాడు. దానికి విద్యుచ్ఛక్తిగల దీపములు వేడినీర్పాటు చేయబడినవి. యింటికిపోవుటకు ప్రత్యేకమైనమెట్లొకటి అమర్చబడియున్నది

ఒకచెట్టు, ౨౫ రకాలపండ్లు

సాన్ ఫ్రాన్సిస్కోలో ఒకనికి ౨౫ రకాలపండ్లను ఫలించు వింతచెట్టొకటి గలదు. ఆచెట్టున ఏప్రికొట్లు, చెర్రీలు, పీచ్ పండ్లు ఇవి ఫలించుచున్నవి. ఒకచెట్టులో వివిధవృక్షముల కొమ్మలను అంటుకట్టి పెంచుటచే యిట్లుయేర్పడినవట

రష్యాలో త్రాగినవారికి ఉపచారాలు

రష్యాలో త్రాగుడు అలవాటు అగుచున్నదని నిషేధింపబడుచున్నను దానికి శిక్షలేదట. సాధారణముగా త్రాగి రోడ్లపై పడియున్నవారిని „ఉపచార భవనముల'' (సాబరింగ్ ఇన్ స్టిట్యూషన్సు) కు కొనిపోబడి అచ్చట స్నానశయనాద్యుపచారములు లొసంగబడును

సహజముగ ముత్యములు మనుష్యుడు చేసినముత్యములంతటి రంగులు, ధరలు, నిలువ సమానముగా నుండుటకు అయితే రసాయనశాస్త్రవేత్తలు యుక్తులు ఆస్ట్రేలియా లెటు కిరణములను రసాయనపదార్థములను ఉపయోగించి చూచిరిగాని భేదమేమి యుకనబడలేదు

సైబీరియా సంబంధించిన కుడుమ్కా స్థానములో ౩౦౦౦౦౦ చదరపుమైళ్ల వైశాల్యముగల ఎడారియున్నది. అంతకంటె లేనట్టి ప్రపంచములో వెచటనులేదు. అక్కడ గాలిలోగాని భూమిలోగాని ఏమాత్రము తేమలేక మానవులుగాని పశుపక్ష్యాదులుగాని నివసించుటకు వీలులేకున్నది.

ఒకస్త్రీఉపాధ్యాయిని క్రౌర్యము

విశాఖపట్టణములో ఒక స్త్రీ ఉపాధ్యాయిని తనవద్ద చదువుబాలికయొకతె పాఠములు సరిగా జ్ఞప్తి యుంచుకొనుచుండలేదని శిక్షించుటకుగాను ఒకగదిలోనుంచి తాళము వేసెను. ఆబాలిక సాయంత్రము తలుపుతీయ్యండి అని అరచిచనిపోయెను. పిల్లయింటికి రాలేదని తలిదండ్రులు వెదకుచుండిరి వచ్చువరకేమున్నదో తెలియదు

జపానుస్త్రీలు మద్యపానముచేయువారిని పెండ్లాడమని ప్రతిజ్ఞచేయుట

జపాను పల్లెలోను, పట్టణములలోను, పల్లెలలోను మద్యపానమును నివారించుటకై గట్టిప్రయత్నము ఎడతెగకుండా బోధింపబడుచున్నది. జపాను పార్లమెంటు (శాసనసభ అన్నమాట) మద్యమును వాడకున్నది. అప్పుడు అశాసనము అమలుపరుపబడి, పట్టణములైననేమి పల్లెలైననేమి వారికిపైగా ఉన్నవి. ఇదంతయు యుండగా నిపిక్చరు ప్రదేశములోనా కవిభాగములో స్త్రీలందరు మద్యము త్రాగువారిని పెండ్లాడమని నిర్ణయించుకొనినారు

తుపాకిగుండుదూరనిగ్గాను

ఒకజపనియుడు తుపాకిగుండ్లను పగులనీయ్యని నొక దానిని కనిపెట్టినాడు. దానిని పోలీసుఅధికారులు (ఒకఓడకేప్టను పరీక్షించుటయేగాక ౪౦ అడుగుల దూరమునుండి రాయిమాటలుపాకి గుండుపేలు వేసెను. గాయపడలేదు

తన్నుచేసుకొని వానిశిక్షా; చచ్చినవాడు మూరియిచ్చుట

యుగోస్లావియా దేశములో ముహమ్మదు అనులతీఫ్ అనియొకని హత్యచేసెను. అతనికి ఉరిశిక్ష విధింపబడెను. సాక్ష్యములు లేకపోగా ఉరిశిక్షకు ముందురోజు జైలు లోపలయెదుట విశ్వసనీయముగా పడెను.

పట్టెను జర్మనీదేశములో పెర్లాస్ అనుచోట ఎనిమిదేండ్ల నొకతని అనునతడు మరణించినాడని అత్మహత్యకు ప్రాణాంతక పుట్టకై ఆత్మహత్య చేసికొనెను. అవధి కటకటాలలోనే కూర్చుండియుండును. అందరును విభ్రాంతులైరి

సంస్థాన వార్తలు

బందిపోటు కుట్రశిక్షలు తగ్గుట

ఇందూరు సంస్థానములో సుమారు ౧౫ మందిపై బందిపోట్లు చేయుటకు కుట్ర చేయుచుండిరను నేరము మోపబడిన విషయము అందరికిని తెలిసియేయున్నది. ఆనేకమాసములు అసెంబ్లీలో ప్రత్యేక మేజిస్ట్రేటు విచారించి పెద్దపెద్ద శిక్షలను విధించెను వానిపై నేరస్థులు సంస్థానమందలి హైకోర్టుకు అప్పీలుచేసిరి. ప్రధాన న్యాయాధిపతిగారును న్యాయమూర్తులు భండార్కరుగారును అప్పీలును విచారించి ౫ గురి శిక్షలను కొట్టివేసిరి ౭ గురిని ఖాయపరిచిరి తక్కినవారి శిక్షలను అనేకరకములుగ తగ్గించిరి

ధ్రంగధ్ర సంస్థానపు ముల్కీల మొఱ

ఈమధ్య అహమదాబాదులో నుండు ధ్రంగధ్ర సంస్థానపు పౌరులు ఒకసభచేసి కొన్ని తీర్మానములను గావించిరి వానిలో కొన్ని ముఖ్యమైనవి ఈక్రింద ఉల్లేఖింపబడు చున్నవి —

"ధ్రంగధ్ర సంస్థానమువారు కొని వారికి ఇతరస్థలము లనుంచి కచ్ ద్వారా ధ్రంగధ్ర సంస్థానమునకు వస్తువులు దిగుమతిచేయించి అమ్మువిషయమున గుత్తావిధ్య పద్ధతివలన ధ్రంగధ్ర సంస్థాన వాణిజ్యము పాడగుటయేకాక ధ్రంగధ్రలో అవసరమైనవియుగా అమ్ముచుండబడుటచే ప్రజలకును కష్టము కలుగుచున్నది అట్టివస్తువులు కథియవాడలో వివిధ స్థలములకు దిగుమతి యగుటవలన ఇండియా ప్రభుత్వమువారికి సుంకములవల్ల వచ్చు ఆదాయముకూడ తగ్గవచ్చును కాబట్టి చక్రవర్తి గారు ఈపరిస్థితి నంతయు విమర్శగా ఆలోచించి తమయొక్కయు ప్రజలయొక్కయు క్షేమమును కాపాడుటకొరకును తగిన ఏర్పాట్లను చేయుదురు గాకయని ఈసభవారు ప్రార్థించుచున్నారు

"ప్రస్తుత ధ్రంగధ్ర ప్రభుత్వము బత్తాలకని నగరమును సర్వే చేయుటకని పేరుపెట్టి ప్రజలనుండి లక్షలకొలది రూపాయలను వసూలుచేసినది అట్లే మరికొన్ని దుష్కరముల వసూళ్లు విధేయమున ప్రజలు పెచ్చరింపబడినారు ఈవిధముగా ప్రభుత్వము ఇంకను డబ్బును వసూలు చేయజూచుచున్నది. ఇంతేకె పలుమారు ప్రజల సొమ్మాములు నిషాపములు తొలగింపు లేదు చేసికొనబడుచున్నవి పిటిషన్ల మూల్యము "పాల్యడ్" ప్రజలకు కష్టములిగించె కాబట్టి చక్రవర్తి గారీ విషయమును శ్రాద్ధిగా విచారింపవలసినదని ఈ సభవారు ప్రార్థించుచున్నారు"

"ఈసభవారు చక్రవర్తి గారిని ఈమధ్య కొంతకాలమునుండి సంస్థానముయొక్క ఆదాయవ్యయములను పరిశీలించి ఉభయపక్షములను న్యాయము మొసంగ గోరుచున్నారు"

రాజపుత్ర సంస్థాన ప్రజామహాసభ

జోధపుర ప్రచారకులు ఈమధ్య జోధపురములో కొకసభజరిపి క్రిస్మస్ పండుగలో బీవారయందు రాజపుత్రసంస్థాన ప్రజామహాసభ జరుపుటకు నిశ్చయించిరి పండిత జవహర్లాలు, మణిలాల్ కొఠారి అమృతలాల్ సెత్ బ్రిజ్‌లాల్ బియాని షౌకత్ మహమ్మద్ అలీలను వార్లకెట్టు అధ్యక్షతకై సూచింపబడెను సభవారు బికనీరు సంస్థానప్రభుత్వమునకు వందనములిడుచు సానుభూతి తెల్పుచు బికనీరు ప్రభువువారికి తగిన పౌరహక్కులను నొసగుటయవలసినదనియు సంస్థానరక్షణ శాసనము (బిల్లు) అనవసరమనియు తీర్మానించిరి

బరోడామిల్లులు మూతపడుట

బరోడాలో మహారాజా మిల్లులు మహారాణీమిల్లులను రెండు మూతపడవలసి వచ్చినది ఈరెండుమిల్లుల డైరెక్టర్లు సభచేసి డిసంబరు ౧ నుండి మిల్లులపనిని కొంతకాలము ఆపియుంచుటకు నిశ్చయించిరి ఇది వినగానే మిల్లులకు డబ్బునిచ్చియున్నవారు—వారిలో సామాన్య స్త్రీలగునవారు ఎక్కువమంది—భయపడిరి చాలామంది తమ డిపాజిట్లను తిరిగిగొనిరి అందువల్ల మిల్లుల సాంఘికవ్యవస్థ తగ్గినది డిసెంబరు 3 నాడు మిల్లులకు డబ్బిచ్చియుండినవారు సభచేసికొనుటకు షేర్లుగావి భయపడిరా దనియు మిల్లులు పనిచేయుచుండెడు చేయుంచుటయే వనియు వారి మనసిద్ధాంతము మిల్లులు తిరిగి

యుటకవసరమని పరిశీలించి నిర్ధారణ తెల్పుటకై యొకకమిటీ నియమింపబడెను

మహారాజా మిల్లులఅప్పులు ౯ల॥ లక్షలనియు ఆస్తి ౩౦ లక్షలనియు, మహారాణీ మిల్లుల అప్పులు ౯ల॥ లక్షలనియు అంచనా వేయబడినది కాని మహారాణీ మిల్లుల ఆస్తి ఎంతైనదియు లెక్క పెట్టబడలేదు.

మైసూరులో వైస్రాయి

వైస్రాయిగారు డిసెంబరు ౯నాడు మైసూరులో మృగశాలను దర్శించిరి అప్పుడు ఒక చిఱుతపులి చెట్టుపైకి ఎగురునట్లు చేయబడుటను వారు చూచిరి లేడీవిలింగ్డను చంద్రశేఖర్ కొక్కెవ[illegible] సెంట్రల్ కాలేజీని దర్శించి మైసూరు చందనతైలపు ఫ్యాక్టరీని దర్శించి యున్నారు.

ఇట్లు మైసూరులో 3 రోజులు గడిపి వైస్రాయిదంపతులు డిసెంబరు ౬ వ తేదీ ౭-౫౦ కు బెంగళూరు చేరిరి అక్కడ వారికి ఘనస్వాగతమొసంగబడెను. అంత వైస్రాయి దంపతులు మైసూరు దివానుగారితోను బెంగళూరు రెసిడెంటుగారితోను 3 గంటలసేపు నగరమందలి ముఖ్యవీధులగుండాపోవుచు చూడదగినవాటినన్నిటిని చూచిరి. ౧౦-౪౦ కు వైస్రాయి దంపతులుకొచ్చినకు వెళ్లిరి.

హోలీ కల్దారు మారకముజంత్రీ

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది. వ్యాపారస్థులకు చాల అవసరమైనది.

వెల ౨ అణాలుమాత్రమే

గోలకొండ పత్రికాలయము హైదరాబాదు

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.